కాంట్రాక్ట్ అధ్యాపకులందరినీ రెగ్యులరైజేషన్ చేయాలి

కాంట్రాక్ట్ లెక్చరర్స్ రాష్ట్ర జేపీసీ కో - చైర్మన్ కల్లూరి శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జలకు వినతి

విశాలాంధ్ర -నెల్లూరు టౌన్: కాంట్రాక్ట్ లెక్చరర్స్ అందరినీ రెగ్యులర్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ రాష్ట్ర కో చైర్మన్ కల్లూరు శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కోరారు. సజ్జల రామకృష్ణారెడ్డి గురువారం ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు నెల్లూరుకు వచ్చి డిఆర్ ఉత్తమ్ హెూటల్లో బస చేశారు. దాంతో కాంట్రాక్ట్ లెక్చరర్స్ అందరూ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ద్వారా సజ్జలను కలిసి వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్ట్

2లో

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



శనివారం 2 డిసెంబరు 2023 8పేజీలు

జాతీయ స్థాయి సైన్స్ పోటీలకు ఓవెల్ మినర్వా విద్యార్థులు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని ఓవెల్ మినర్వా 8వ తరగతి విద్యార్థులు జంగా అక్షయ్, సాయి లుద్వి ప్రదర్శించిన సైన్సు ప్రాజెక్ట్ జాతీయ స్థాయి సైన్సు పోటీలకు ఎంపికైంది. శుక్రవారం కాలేజీ లో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అబినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ 29, 30 తేదీలలో విజయవాడ కే.ఎల్.యూనివర్సిటీ లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి 31వ జాతీయ బాలల విజ్ఞాన సమ్మేళనంలో సత్తా చాటి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. విద్యార్ధులు "సీవేజ్ వాటర్ ఫ్యూరిఫికేషన్ అండ్ డిస్ ఇన్ఫెక్షన్ బై యూసింగ్ సోలార్ ఎనర్జీ" అనే ప్రాజెక్టు ను ప్రదర్శించడం జరిగిందన్నారు. మొత్తం 168 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించగా 17 ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపిక కాగా, దానిలో జిల్లా నుండి ఓవెల్ మినర్వా స్కూల్ ఎంపిక కావడం గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దటానికి ఒత్తిడి లేని విద్యను అందిస్తూ, నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. స్కూల్ సిఎండి ఆర్.వేణు, సిఈవో ప్రమీల వేణు, ఈడి బాలు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ ఐ.శివయ్య, స్కూల్ ఇంచార్జి కే.సుకుమార్, జిఎం మహాదేవ్, డిజిఎం వాహబ్, ఏజిఎం జైదేవ్ పాల్గొన్నారు.

రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా

రైతుల భూములకుహక్కులు :కాకాణి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : రైతులెవ్వరూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారు అనుభవిస్తున్న భూములకు సంపూర్ణ హక్కులు కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రికాకాణి గోవర్ధన్రెడ్డి అన్నారు.శుక్రవారం పొదలకూరు తాసిల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారుల సమక్షంలో పలు సమస్యలపై ప్రజల నుంచి మంత్రి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రైతులెవ్వరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, భూములను సాగు చేసుకుంటున్న రైతులకు రాష్ట్రవ్యాప్తంగా భూ హక్కులు కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికిదక్కుతుందన్నారు. గత20 సంవత్సరాలుగాపేదరైతులు భూములను సాగు చేసుకుంటున్నారని వారికి పట్టాలు ఇస్తే ఆ రైతు కుటుంబాలకు మేలు చేకూరుతుందన్న ఉద్దేశ్యంతో రైతుల కలను సాకారం చేస్తూ, కోట్లాది రూపాయల విలువైన భూములకు సంపూర్ణ హక్కులు కల్పించి పట్టాలు అందిస్తున్నట్లు చెప్పారు. కోట్లాది రూపాయల ఆస్తులకు సంబంధించి రైతులకు హక్కులు కల్పిస్తూ, వారి భవిష్యత్ తరాలకు భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. దశాబ్దాల చుక్కల భూముల సమస్యకు పరిష్కారం చూపడంఏరాష్ట్రంలోలేనివిధంగా అసైన్మెంట్భూములకు సంపూర్ణ హక్కులుకల్పించడంవంటిచారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారుప్రతి అడుగులోనూ అన్నదాతకు మేలుచేసే కార్యక్రమాల 'చేపడుతున్నట్లు వివరించారు.

2

ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ ఆఫీసర్లు, పోలీస్ఆఫీసర్ల పాత్ర ఎంతో కీలకం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ ఆఫీసర్లు,సెక్టార్ పోలీస్ ఆఫీసర్ల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్,జిల్లాఎన్నికల అధికారి యం.హరి నారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని కస్తూరిభా కళాక్షేత్రంలో 2024లో జరగనున్న సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సెక్టార్ ఆఫీసర్లు సెక్టార్ పోలీస్ ఆఫీసర్లకు ఎన్నికల విధులపై ముందస్తుగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం. హరి నారాయణన్ మాట్లడుతూ,ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ ఆఫీసర్లు సెక్టార్ పోలీస్ ఆఫీసర్ల పాత్ర ఎంతో కీలకమని, ఎన్నికల కమీషన్ జారీచేసిన మార్గదర్శకాలను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకొని వారికి కేటాయించిన ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారుసెక్టార్ ఆఫీసర్లు సెక్టార్ పోలీస్ ఆఫీసర్ల ఎన్నికల విధుల్లో వల్నేరబుల్ మ్యాపింగ్ ప్రక్రియ చాలా కీలమన్నారు. ఏదైనా కారణం వలన ఇబ్బందులు ఉండి ఓటు హక్కును వినియోగించుకోలేక పోవుచున్నారో ఆ ఓటర్లను, ప్రాంతాలను, సెగ్మెంట్స్ ను, గ్రామాలను గుర్తించి ఆ ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినిగించుకునేలా సంబంధిత సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు వల్నేరబుల్ మ్యాపింగ్ ప్రక్రియను కచ్చితంగా, పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సెక్టార్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని సీరియస్గా తీసుకొని భాద్యతతో సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. సెక్టార్ ఆఫీసర్లు సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు సంబంధిత పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసి.. అక్కడ ఏమేమి అవసరాలు ఉంటాయో గుర్తించి నివేదికను అందజేయాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను సెక్టార్ పోలీస్ ఆఫీసర్ లు పరిశీలన చేసి వివరాలతో నివేదికను అందించాలన్నారు. తొలుత నుడా విసి టి.బాపిరెడ్డి,ఎన్నికల ప్రక్రియపై, పోలింగ్ కు ముందు, పోలింగ్ సందర్భంలో, పోలింగ్ తర్వాత చేయాల్సిన విధుల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు,పోలీస్అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్ మార్మత్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీఓ లు మాలోల, శీనా నాయక్, మధులత, తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రేమ్ కుమార్, ఎన్నికల సెక్టార్ అధికారులు,సెక్టార్ పోలీసు అధికారులు తదతరులు పాల్గొన్నారు.

ప్రజలకు జవాబు దారిగా జగనన్న ప్రభుత్వం:వంటేరు

విశాలాంధ్ర జలదంకి : ప్రజలకు జవాబు దారిగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీలు ఎమ్మెల్యేలు ప్రభుత్వ అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సేవలు అందిస్తున్నారని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డిఅన్నారు. ఏ ముఖ్యమంత్రి కూడా ఆలోచించని విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పాలనలో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తనదైన ముద్రను పొందారన్నారు. సచివాలయ వ్యవస్థను ప్రారంభించి ,ప్రతి శాఖ అధికారి సచివాలయంలో ఉండే విధంగా చేసి, ప్రజలకు అవసరమైన సేవలను అందజేస్తున్నారు అన్నారు. గతంలో ఏవైనా సర్టిఫికెట్లు కావాలంటే మండల ఆఫీసుల చుట్టూ ప్రజలు తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు సచివాలయంలోనే అన్ని సర్టిఫికెట్లు అందుతున్నాయని అన్నారు. శుక్రవారం బ్రాహ్మణ కాక సచివాలయం వన్ పరిధిలో సర్పంచ్ సుధాకర్ అధ్యక్షతన వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వంటేరు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న పాలన అందరికీ ఆమోదయోగ్యంగా ఉందన్నారు. మరలా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు, రాష్ట్రంలోని 175 కి 175 సీట్లు కైవసం చేసుకునేందుకు ప్రతి నాయకుడు శ్రద్ధతో పనిచేయాలన్నారు. కేవలం వాలంటీర్ల మీదే ఆధార పడవద్దని, నాయకులు అప్రమత్తంగా ఉండి ప్రజలను కలసి మరల వైసిపి విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగయ్య, పాలవల్లి మాలకొండ రెడ్డి, జెడ్పిటిసి శివలీలమ్మ, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్ మోహన్ రెడ్డి,సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవి రెడ్డి, సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, సర్పంచ్ రావిప్రసాద్, బోడి మల్ల కృష్ణారెడ్డి, నాయకులు వాసిపల్లి

2

వైసీపీ ప్రభుత్వానికి దళితులు బుద్ధి చెప్పాలి: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : రాష్ట్రంలో దళితులపై దాడులు చేస్తూ అరాచక పాలన సాగిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి దళితులందరూ ఐక్యంగా బుద్ధి చెప్పాలనిటిడిపిపోలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ లో జిపిఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం దళితుల శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరసంవత్సరాలలో వైసిపి నేతలు దుర్మార్గంగా వ్యవహరించారన్నారు నెల్లూరు జిల్లాలో ఉదయగిరి నారాయణ,కావలి కరుణాకర్ వైసిపి ఆగడాలుతట్టుకోలేకమృతిచెందారన్నారు.దళితుల సంక్షేమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పాలని ఆయన పిలుపునిచ్చారు టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీలో ఎస్సీలకు ప్రత్యేకంగా ఉన్న సంక్షేమ పథకాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ ను కేవలం బోర్డులకే పరిమితం చేశారన్నారు. దళితులపై ఒకవైపు దాడులు చేస్తూ మరోవైపు సామాజిక సాధికార యాత్ర అంటూ వైసీపీ నేతలు దళిత నేతలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు."దళితుల పంతం.వైసీపీ అంతం" నినాదంతో ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.. గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గద్దెదించేవరకుదళితులందరూ ఐక్యంగా పోరాటం చేయాలన్నారుఈ కార్యక్రమంలో టిడిపి కోవూరు నియోజకవర్గ ఇన్చార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి,టిడిపిరాష్ట్ర కార్యదర్శి జెన్నిరమణయ్య, దావా పెంచలరావు, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి

2లో

కాంట్రాక్ట్ అధ్యాపకులందరినీ రెగ్యులరైజేషన్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి) ప్రభుత్వం నిర్ణయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రెగ్యులరైజేషన్ ప్రక్రియలో ఒకేషనల్ అధ్యాపకులకు సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు కాంట్రాక్ట్ ఒకేషనల్ అధ్యాపకుల సమస్యలపై సజ్జలకు వినతిపత్రం అందజేశారు. సజ్జల సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంట్రాక్టు లెక్చరర్ల సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ నాయకులు శ్రీనివాసులు, సురేష్, సుదర్శన్ రావు, శివయ్య, వెంకటయ్య, సుధీర్, బాల పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతుల భూములకుహక్కులు :కాకాణి

(మొదటి పేజీ తరువాయి) మండలంలో ఇప్పటివరకు 1939 కుటుంబాలకు 2910 ఎకరాల భూములను అసైన్మెంట్ రూపంలో రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించినట్లు మంత్రి చెప్పారు. 22 గ్రామాలకు సంబంధించి 2084 ఎకరాల చుక్కల భూముల సమస్యను పరిష్కరించి 979 రైతులకు పట్టాలు పంపిణీ చేశామని, 20 సంవత్సరాలుగా సాగు చేస్తున్న ప్రభుత్వ భూములకు సంబంధించి 1106 కుటుంబాలకు సంపూర్ణ హక్కులు కల్పించామని, దీని ద్వారా 400 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిపై పేదలకు హక్కు కల్పించినట్టు మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రితీసుకుంటున్న అసాధారణనిర్ణయాలతో రైతులకు ఎంతోమేలు చేకూరుతుందని, పట్టాలు రాని ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందవద్దని, సంక్రాంతి నాటికి అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాలు అందిస్తామని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వీర వసంత కుమార్, ఎంపీడీవో నగేష్ కుమారి, మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వం:వంటేరు

(మొదటి పేజీ తరువాయి) పద్మనాభరెడ్డి, గుర్రం జగ్గయ్య నాయుడు, కోర్స పాటి రామిరెడ్డి, కాకాని మహదేవయ్య, వల్లం రెడ్డి నర్సారెడ్డి, పసుపులేటి ప్రసాద్,చేవూరి పాపిరెడ్డి,వేలమూరి వెంకటేశ్వర రెడ్డి,దేవరపల్లి మధుసూదన్ రెడ్డి,మండలంలోని పలువురు నేతలు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి దళితులు బుద్ధి చెప్పాలి: సోమిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి) మాతంగి కృష్ణ , టిడిపి జిల్లామహిళాఅధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, శైలేంద్ర బాబు, ఎంబేటి మైకేల్, కువారపు నాగేశ్వరరావు, నెల్లూరు ఎస్సీ సెల్ పార్లమెంటు అధ్యక్షులు కాకి ప్రసాద్, తిరుపతి ఎస్సీ సెల్ పార్లమెంటు అధ్యక్షుడుశ్రీపతి బాబు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధారా విజయ్ బాబు, కువ్వారపు బాలాజీ, కనుపర్తి గంగాధర్, కిషోర్, జగన్,బట్టల రాము మాజీజెడ్పిటిసిలు పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కుటుంబాలకు ఆధార్ కార్డు నమోదు

విశాలాంధ్ర -జలదంకి: మండలం లోని తిమ్మసముద్రం దిగువ గిరిజన కాలనీలో శుక్రవారం గిరిజన జాగృతి వేదిక ఆధ్వర్యంలో ఐటీడీఏ సహకారంతో ఆధార్ కార్డు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జయంపు కనకయ్య అధ్యక్షతన గత కొన్ని రోజులుగా ఉదయగిరి నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల్లోగల గిరిజన గ్రామాల్లో ఆధార్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి ఆధార్ కార్డు అందించాలనే ఉద్దేశంతో ప్రతి గిరిజన కాలనీ సందర్శిస్తూ ఆధార్ కార్డు లేని గిరిజనులను సమీకరించి వారికి ఆధార్ కార్డు అందించే విధంగా కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఎం మాలకొండ రెడ్డి, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్ రావు స్థానిక గిరిజన వాసులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణం పల్లెలో కాకర్ల ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని కృష్ణ పల్లి లో ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం ద్వారా శుక్రవారం గ్రామస్తులకు వైద్య సేవలు ఉచితంగా అందజేశారు కృష్ణంపల్లి సచివాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం అందించారు వివిధ రుగ్మతులతో బాధపడుతున్న 167 మందికి వైద్య సేవలు అందించారు వీరికి ఉచితంగా మందుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కాకల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ ను గ్రామస్తులు అభినందించారు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా గ్రామాల వద్దకు వచ్చి వైద్య సేవలు అందించడం సురేష్ సేవ గుణానికి నిదర్శనమని పలువులు మహిళలు పేర్కొన్నారు వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుంది ఈ కార్యక్రమంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు వాలంటీర్లు పాల్గొన్నారు

గిరిజనులకు అన్నదానం

విశాలాంధ్ర - కావలి : పట్టణ పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన ప్రాంతంలోని గిరిజనులకు శుక్రవారం సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ప్రకాశం జిల్లాకు చెందిన మోట అశ్విని భర్త మోట శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దాత అశ్విని, వారి కుమారుడు శ్రీకుమార్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. అన్నదానం చేయడానికి వేదికైన సంయుక్త సేవా సంస్థకు ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామని తెలిపారు.

పల్లెకు పోదాం కార్యక్రమం విజయవంతం:ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండల పరిధిలోగల శాఖవరం గ్రామ సచివాలయంలో ఆంధ్ర ప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇంటూరి భారతి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలను ఆదుకుంటు న్నారని ఆమె కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొనుగోటి మౌనిక, సర్పంచ్ గడ్డం భవాని, ఎంపీటీసీ వడ్లమూడి విజయలక్ష్మి, ఎంపీడీవో రఫిక్ అహ్మద్ మరియు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరిటాల వీరస్వామి, జెసిఎస్ మండల కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు వైసిపి సీనియర్ నాయకులు ఇంటూరి హరిబాబు, గురజాల కృష్ణయ్య, రవీంద్ర, అనుమోలు వెంకట స్వామి పాల్గొన్నారు. శాఖవరం వైసిపి నాయకులు వడ్లమూడి నరసయ్య నవులూరి హజరత్తయ్య, వడ్లమూడి రమేష్ బాబు, రూపినేని రామకృష్ణ, రూపినేని వెంకటేశ్వర్లు, వడ్లమూడి శేషగిరి,గడ్డం మాధవరావు,ఎండ్లూరి సురేష్ బాబు,గౌడ్ పేరు ఇస్సాకు గడ్డం శివరామయ్య ఫీల్డ్ అసిస్టెంట్ కట్టా వెంకటకృష్ణ వైఎస్ఆర్పిపి సోషల్ మీడియా మండల కన్వీనర్ బందెల మాల్యాద్రి మరియు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రేపు గౌడ కార్తీక వనభోజనాలు

విశాలాంధ్ర - కావలి: డిసెంబర్ 3వ తేదీ ఆదివారం గౌడ కార్తీక వన సమారాధన కావలి పట్టణంలోని పెంకుల ఫ్యాక్టరీ రోడ్డు యేటూరి రామిరెడ్డి తోటలోని శివాలయం ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని గౌడ, కల్లుగీత పారిశ్రామికుల సంఘం కావలి డివిజన్ అధ్యక్షుడు మోర్ల వెంకటేశ్వర్లు గౌడ్ శుక్రవారం తెలిపారు. ఉదయం 8 గంటలకు మహాన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, 10 గంటలకు సువాసినీలతో కుంకుమ పూజ జరుగుతుందని తెలిపారు. తోట ప్రభాకర్ గౌడ్, కోసూరు రాజశేఖర్ గౌడ్ లు నూతన గౌడ క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తారని తెలిపారు. 12 గంటలకు కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గౌడ సోదరులు, నాయకులు, ఆడపడుచులు, చిన్నారులు, పెద్దలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా ఆయన కోరారు.

సువర్ణ అధ్యాయం

అసైన్మెంట్ భూములకు శాశ్వత భూ హక్కు కల్పించడం

విశాలాంధ్ర-వరికుంటపాడు: పేద బతుకుల్లో వెలుగులు నింపడానికి వారిని ఆర్థికంగా సామాజికంగా ముందుకు నడిపించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఒకవైపు యావత్ భారతదేశానికే ఆదర్శంగా నిలుస్తుంటే అసైన్మెంట్ భూములకు శాశ్వత భూహక్కు కల్పించడం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ విషయమని సింగిల్ విండో చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, కన్వీనర్ మండలపు తిరుపతి నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు మాగుంటి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన అసైన్మెంట్ భూములకు శాశ్వత భూ హక్కు కల్పిస్తూ పేద రైతులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. సందర్భంగా ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ అలీ అహ్మద్ మాట్లాడుతూ ఉదయగిరి సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి బాటలోనే నడుస్తూ నియోజకవర్గానికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నారని

రాజకీయ లబ్ది కోసం, అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు:నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనాడు నేడు,అమ్మ ఒడి జగనన్న గోరుముద్ద, విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన,విదేశీవిద్యలాంటికార్యక్రమాలతో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి, బాటలువేస్తుందని ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యారంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూతన దృష్టికి తీసుకెళ్లిన టీచర్లకు సంబంధించిన ప్రతి సమస్యని పరిష్కరిస్తున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విద్యావ్యవస్థ, ఉపాధ్యాయులకు జరుగుతున్న అభివృద్ధి వారికి కనబడటం లేదా అని ప్రశ్నించారు అసత్య వార్తలు చూసి ఉపాధ్యాయులు ఎవరు ఆందోళనకు గురి కావద్దని. ఉపాధ్యాయులకు ఉన్న ఎలాంటి సమస్యల అయినా తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వ పెద్దలు అవసరం అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలియజేసివాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

డ్రైడే కార్యక్రమం పరిశీలన

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని ఉలవపాడు మరియు కరెడు పరిసరాల్లో నెల్లూరు జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి నాగార్జున రావు మరియు సబ్ యూనిట్ అధికారి విజయ్ చంద్ కరేడు మరియు ఉలవపాడు ప్రాంతాలలో పరిశీలించి ఎక్కడ నీటి నిల్వలు ఉండకుండా ఎక్కడైతే నీటి నిల్వలు ఉంది లార్వ అభివృద్ధి చెందకుండా చూడాలని సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ శ్రీనివాసరావు, అల్తాఫ్ ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుండి కొత్త ఓట్ల నమోదు

విశాలాంధ్ర-ముత్తుకూరు: నేటినుండి మూడవ తేదీ వరకు రెండు రోజులు పాటు మండలంలో ఓటర్లు నమోదు కార్యక్రమం జరుగుతుందని తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి శుక్రవారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 2, మూడు తేదీలలో బిఎల్వోలు ఆయా పోలింగ్ బూత్ కేంద్రాలలో ఉంటారని 18 ఏళ్లు పైబడినవారు కొత్తగా ఓటర్ నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే గ్రామంలో తొలగిం చాల్సిన ఓట్లు ఏమైనా ఉంటే ఫామ్ సెవెన్ ద్వారా అభ్యంతరాలు తెలుగు చేయ వచ్చు అన్నారు. అలాగే ఇతర ప్రాంతాలకు వెళ్ళినట్ల యితే వారు అక్కడకు ఓటును బదిలీ చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి

విశాలాంధ్ర - కావలి: ముసునూరు సమీపంలోని జాతీయ రహదారిపై "మా గార్మెంట్స్" ఎదురుగా శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ రోడ్డు ప్రమాదంలో ముసునూరుకు చెందిన సురేష్ (35) మృతి చెందగా, అతని స్నేహితుడు చెంచయ్యకు బలమైన గాయాలు అయ్యాయి. కావలి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు సురేష్, అతని స్నేహితుడు చెంచయ్య ముసునూరు నుండి రాంగ్ రూట్ లో జాతీయ రహదారిపై టివిఎస్ ఎక్సెల్ పై వెళ్తుండగా నెల్లూరు వైపు నుండి వస్తున్న లారీని ఎదురుగా ఢీ కొని పడిపోవడం జరిగిందన్నారు. సురేష్ కు బలమైన దెబ్బలు తగిలి అక్కడకక్కడే చనిపోయాడని, చెంచయ్యకు కూడా బలమైన దెబ్బలు తగిలి కావలి ప్రభుత్వ వైద్యశాల లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. మృతుడు సురేష్ భార్య శాంతి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు.

శానిటేషన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండల పరిషత్ కార్యాలయం లో ప్రత్యేక శానిటేషన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఎంపీడీవో ఎం భాస్కర్ తెలిపారు. తుఫాను హెచ్చరిక సందర్భంగా ఈ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు .మండలంలోని అన్ని గ్రామాలలో అధిక వర్షాభావం వల్ల ఏదైనా శానిటేషన్ సమస్య ఏర్పడితే 8919739941, 6301585661 నెంబర్లకు కాల్ చేయాలని తెలిపారు.

రావిగుంటపల్లి లోని వందల ఎకరాలు అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలి

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలో వందల ఎకరాల అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చెయాలని,గ్రామం లోని ప్రతి కుటుంబానికి భూ పంపిణీ చేయాలని రాష్ట్ర మహిళా శక్తి అధ్యక్షురాలు తాటి బోయిన విజయలక్ష్మి రావిగుంట పల్లి గ్రామస్తులతో రాపూరు తాహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా తాటి బోయిన విజయలక్ష్మి, స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రావిగుంటపల్లి గ్రామంలో, ఉన్న దాదాపు 800 ఎకరాల భూమిని రాజకీయ నాయకులు అండ దండలతో కొందరు అక్రమదారులు ఆక్ర మిస్తున్నారని తాహసిల్దార్ కార్యాలయంలో లంచాలు ఇచ్చి దొంగ పట్టాలు సృష్టిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నా రని తెలియజేసారు. రాపూరు హెచ్‌పి పెట్రోల్ బంక్ దగ్గర నుండి ర్యాలీగా ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర వరకు దొంగ పట్టాలు రద్దు చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీగా వచ్చి రాపూరు లోని తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్లకు ,ఆర్డీవోలకు, ఎమ్మార్వోలకు ,ఎన్నిసార్లు వినతి పత్రం ఇచ్చిన సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని, ఆమె అధికారులపై మం డిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు స్పందించి తగు న్యాయం చేయాలని రావిగుంటపల్లి గ్రామస్తులు అధికారులను కోరారు.

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం
-కనకట్ల రఘురాం ముదిరాజ్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : తెలంగాణ, చతిస్గడ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరం రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, కేంద్ర అగ్రికల్చర్ మాజీ డైరెక్టర్ కనకట్ల రఘురాం ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఎన్నికల పోలింగ్ సమయంలో జల జగడాలను సృష్టించి లబ్ధి పొందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నాటకం ఆడుతున్నారని ఆరోపించారు. ఈ రాజకీయాలన్ని వైసిపి లబ్ధి కోసమేనని విమర్శించారు. మిజోరాంలో స్థానిక ప్రాంతీయ పార్టీలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం అని తెలిపారు. 2024 సాధారణ ఎన్నికలలో బిజెపి నీ దేశం నుంచి 142 కోట్ల ప్రజలు తరిమి వేయడం ఖాయమని తెలిపారు. దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించబోతుందని తెలిపారు. ప్రజా వ్యతిరేక బిజెపి పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు.

ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో ఒంగోలు మాజీ ఎంపి, ఎమ్మెస్సార్ కళాశాల వ్యవస్థాపకులు దివంగత మాగుంట సుబ్బరామరెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేస్తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ కావలి హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ వారు విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, రెడ్ క్రాస్ సిబ్బంది, హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

కుంట ఆక్రమణ పై విచారణ

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లోని నడిబొడ్డు లో ఉన్న పాపాయి గుంట ఆక్రమణలపై గతంలో లోకదాలత్‌లో విచారణ జరుగుతున్న నేపథ్యంలో కుంట ఆక్రమణ పై విచారణ చేపట్టేందుకు కర్నూలు లోకాయుక్త విచారణ అధికారి గంగరాజు కుంట పరివాహక ప్రాంతాన్ని ఆక్రమణలో ఉన్న దేవాలయాలు ను పరిశీలించారు. అదేవిధంగా స్థానిక తసీల్దార్ మరియు ఎంపీడీఓ నివేదికలు కూడా తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

మల్లమ్మ గుంటలో బాబు ఘ్యారిటీ- భవిషత్ గ్యారంటీ

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు పంచాయతీ పరిధిలోని మల్ల మ్మ గుంటలో రాపూరు పట్టణం అధ్యక్షులు ఏదోటి కోటీశ్వరా ఆధ్వర్యాన బాబు ఘూరిటి-భవి షత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ సంద ర్భంగా తెలుగు దేశం పార్టీ రా పూరు పట్టణం ఆధ్యర్యంలో ఏదోటి కోటీశ్వరావు,69 బూత్ నందు బూత్ ఇంచార్జి ఎస్ కే బాషా తో కలిసి ఇంటింటికి తిరిగి బాబు షూరిటీ - భవిష్యత్తు గారింటి కరపత్రాలు పంచుతూ,బాబు పెట్టిన పథకాలను తెలియజేయడం జరిగిందని కోటేశ్వరరావు తెలి యజెసారు.

జగనన్న చేసిన సంక్షేమాన్ని తెలపండి:ఎంపిపి

విశాలాంధ్ర- ముత్తుకూరు: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేసిన సంక్షేమం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పథకాలను వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి తెలియజేయాల్సిన అవసరం ఉందని ఎంపీపీ గండవరపు సుగుణ తెలిపారు. శుక్రవారం మండలంలోని పొట్టెంపాడు సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ పట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి అంశంపై వాలంటీర్లకు కొంత మెట్లు ఇవ్వడం జరిగిందని, దానిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి జగన్ మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటి వారికి తెలియజేయాలని వాలంటరీ సూచించారు. అలాగే వాలంటీర్లు గృహ యజమాని చేత ఈ కేవైసీ కూడా చేయించుకోవాలని ఎండిఓ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హార్టికల్చర్ బోర్డు కమిటీ సభ్యులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, పొలం రాజు గుంట సర్పంచ్ దువ్వూరు హారిక రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు జనార్ధన్ రెడ్డి, దువ్వూరు కోదండరామిరెడ్డి, సునీల్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, రమేష్,సచివాలయ డిడిఓ శ్రీవిద్య, పోలం రాజు గుంట పంచాయతీ కార్యదర్శి దేవసేన, సచివాలయం సిబ్బంది, సచివాలయ గృహసారథులు, వాళ్ళింటిలు పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రానికి ఆర్ఎస్ఆర్ విద్యార్థుల వితరణ

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతలలోగల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ మరియు రోట్రాక్ట్ విద్యార్థిని విద్యార్థులు వరల్డ్ ఎయిడ్స్ డే సంధర్భంగా ముంగమూరు కూడలిలో గల ఎయిడ్స్ ఆదరణ కేంద్రానికి ర్యాలీగా వెళ్లి నిత్యావసర సరుకులు వితరణగా ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఎయిడ్స్ బాధితులకు బియ్యము కందిపప్పు ఇడ్లీ రవ్వ పండ్లు ఇతర తినుబండరాలు సుమారు10వేలరూపాయలు విలువ చేసేసరుకులు అందజేసినట్లు తెలిపారు ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని స్లోగం చేస్తూ హైవే వెంబడి లారీ డ్రైవర్లను చైతన్యవంతులు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రోట్రాక్ట్ సభ్యులైన గోపికృష్ణ, ఏ రమేష్ రెడ్డి, ఎన్ రవికుమార్, వెంకటసుబ్బయ్య మరియు డాక్టర్ మాల్యాద్రి రెడ్డి ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త ఏ కిరణ్ కుమార్ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్స్ రో ట్రాక్ట్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో ఎయిడ్స్ నివారణపై అవగాహన:ప్రిన్స్ పాల్

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు లోని వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలో వరల్డ్ ఎయిడ్స్ డే సంధర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమములో ఎయిడ్స్‌ను నివారించుటకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా తెలియజెసారు. ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ శుక్రవారం వరల్డ్ ఎయిడ్స్‌డే నివారణ సందర్భంగా విద్యార్థులకు ఎయిడ్స్ నివారణ చర్యలు మీద చిత్రలేఖనం పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థు లకు బహుమతులు ప్రదానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాకటర్ ఇం దిర, చంద్రశేఖర్, విశాలి, శివ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిరావుకి ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర-బిట్రగుంట : ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా నెల్లూరు టౌన్ హాల్లో జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావుకి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య మరియు జిల్లా ఎయిడ్స్ నోడల్ అధికారి యస్ కె ఖాదర్ వలి గార్ల చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు.

ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - ఉలవపాడు : జివిఎన్ ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉలవపాడులో ఎన్.ఎస్.ఎస్, ఇకో క్లబ్ మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.జి.ఎల్. సుధారాణి మాట్లాడుతూ సమాజంలో ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.డి. సుజాత, డా. వి.ఎస్.పి కుమార్, శ్రీ బి.త్రినాథ్ మరియు ఎస్. హరిత విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పిఎస్‌యు నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ప్రోగ్రెస్ యు స్టూడెంట్స్ యూనియన్ నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఆ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కే.సుబ్బరాయుడు తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జరిగిన తమ కమిటీ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఎం.నరేంద్ర, సహాయ కార్యదర్శులుగా డి.గోపి, ఏ.చంద్ర, ఉపాధ్యక్షులుగా అయ్యన్న, నరేష్, కమిటీ సభ్యులుగా నాగేంద్ర, రవితేజ, హరికృష్ణ రెడ్డి, విశ్వనాథ్, సురేష్, దేవానంద మొత్తం 12 మందిని రాష్ట్ర కమిటీగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పలువురు కమిటీ సభ్యులు, ఆర్ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరి శివకృష్ణకు పిహెచ్‌డి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్:కందుకూరు పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ కల్లూరి కోటేశ్వరరావు కుమారుడు కల్లూరి శివకృష్ణ మల్లినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్, గుంటూరు సిఎస్సి విభాగంలో అధ్యాపకుడుగా పనిచేస్తూ సిఎస్సి విభాగానికి చెందిన మిషన్ లెర్నింగ్ విభాగంలో ఎలక్ట్రికల్ అనాలసిస్ అండ్ బిజినెస్ ఫర్ కాస్టింగ్ బై మిషన్ లెర్నింగ్ మెథడ్ మీద శోధన చేసినందుకు గాను శ్రీ సత్య సాయి యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మెడికల్ సైన్స్ సేహోర్' మధ్యప్రదేశ్ యూనివర్సిటీ వారు డాక్టర్ పురస్కారం అందించారు.

ధమ్మచక్ర బుద్ధవిహార ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : సమాజ శ్రేయస్సు కోసం బౌద్ధ ధమ్మాన్ని ప్రజలకు అందించి, వ్యాప్తి చేయాలనే సద్ధుద్యేశంతో సింగరాయ కొండ పాకల జంక్షన్ దగ్గర డిసెంబర్ 3వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు "ధమ్మచక్ర బుద్ధ విహార" ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుంది అని స్థానిక బుద్ధ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. ఈసమావేశంలో ధమ్మచక్ర బుద్ధ విహార అధ్యక్షులు అల్లు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఉపాసక గాండ్ల హరిప్రసాద్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్, ఓగూరు అంబేద్కర్ కమిటీ నాయకులు మనోహర్, బి. సి నాయకులు ముతకాని లక్ష్మి నారాయణ, తిరుపాలు,ఆరుమూళ కోటయ్య మొదలగువారు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలెజి విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-రాపూరు : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భం గా రాపూరు లోని సివికె ప్రభు త్వ జూనియర్ కళాశాల విద్యా ర్థిని విద్యార్థులకుఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం మరి యు ర్యాలీ నిరవహించడం జరి గింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.వెంకట్ నాయక్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి జి.సాయి కిరణ్ మరియు వెపినాపి మెడి కల్ ఆఫీసర్ డాక్టర్. సుదర్శన మ్మ, మెడికల్ స్టాఫ్ లింగమూర్తి ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన లక్ష దీపోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :: పవిత్రమైన కార్తీక మాసంలో అద్భుత ఆధ్యాత్మిక కార్యక్రమానికి నెల్లూరులోని వీఆర్‌సీ మైదానం వేదిక అయ్యింది. గత ఎనిమిది సంవత్సరాలుగా కార్తీక మాసంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక మాస లక్ష దీపోత్సవ వేడుకలు ఈ రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజ్యసభ సభ్యులు, వైసీపీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గణపతి పూజతో దీపోత్సవాలు ప్రారంభించారు. ముందుగా వీఆర్సీ మైదానానికి చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులకు అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మండపం వద్ద గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజ, శ్రీ వైద్యనాథ్ మహాశివుని శివలింగ ప్రతిష్ఠ, ఉడిపి కృష్ణభగవాన్ విగ్రహ ప్రతిష్ఠ, కలశ స్థాపన పూజా కార్యక్రమాలు పూర్తి చేశారు. మహన్యాసపూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా వీపీఆర్ ఫౌడేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాస లక్షదీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం కేదార్‌నాథ్ ఆలయ నమూనాను ఏర్పాటు చేసి ఉత్సవాలు చేస్తున్నామన్నారు. ఈ ఏడు వైద్యనాథ్ ఆలయ నమూనా, ఉడిపి శ్రీ కృష్ణ భగవాన్ ఆలయాన్ని తీర్చిదిద్దినట్లు వివరించారు. ఈ మూడు రోజులు లక్ష దీపాలు వెలిగించేలా కార్యాచరణ రూపొందించామని, రోజుకు 33 వేల దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కార్యక్రమానికి వచ్చే భక్తులకు అన్ని వసతులు ఇక్కడ ఏర్పాటు చేశామని, దీపం, పూలు, ప్రమిదలు అన్ని వస్తువులు ఉచితంగా అందించనున్నట్లు వెల్లడించారు. నగర ప్రజలు తరలివచ్చి కార్తీక దీపాలు వెలిగించి శివకేశవుల కృపాకటాక్షాలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా మైదానంలో ఏర్పాటు చేసిన వైద్యనాథ్ శివలింగ నమూనా, ఉడిపి కృష్ణ భగవాన్ నమూనా ఆలయం, ఆదియోగి విగ్రహ నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, కాటంరెడ్డి రవీంద్ర రెడ్డి, కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు కంజర్ల భాస్కర శర్మ,ఆమంచర్ల వెంకట ప్రభాకర్,గంధంసునీల్ కుమార్, ఆశంవిజయసారథి, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి

చెక్కులు లబ్దిదారులకు అందచేసిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పనలో భాగంగా మండలంలోని కోవూరు గ్రామానికి చెందిన ఉండవల్లి బ్రహ్మయ్య కుటుంబానికి సీఎం సహాయనిధి ద్వారా రూ 4,00,000 దారుకుమల్లి బాలకోటి రెడ్డి 90,000 చెక్కులను కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా కొండూరి వసంతరావు,కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం చెందిన ఉండువల్లి బ్రహ్మయ్య మరియు దారుకుమల్లి బాలకోటి రెడ్డి అనారోగ్యం భారీన పడటంతో వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవటం జరిగిందన్నారు. ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ కష్టకాలంలో ముఖ్యమంత్రి, శాసనసభ్యులు ఆర్థిక సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

రెడ్ క్రాస్ ఉద్యమ వ్యాప్తికి మాగుంట స్ఫూర్తి

విశాలాంధ్ర - కావలి: ఒంగోలు మాజీ ఎంపి దివంగత మాగుంట సుబ్బరామరెడ్డి స్ఫూర్తితో నెల్లూరు, ప్రకాశం జిల్లాలో రెడ్ క్రాస్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం రెడ్ క్రాస్ ప్రాంగణంలో మాగుంట సుబ్బరామరెడ్డి వర్ధంతిని నిర్వహించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ 90వ దశకంలో నెల్లూరు , ఒంగోలు లలో రెడ్ క్రాస్ రక్తకేంద్రాలు ఏర్పడడానికి మాగుంట సుబ్బరామరెడ్డి ప్రోత్సాహమే కారణమని అన్నారు. మాగుంట సుబ్బరామరెడ్డి మరణానంతరం మాగుంట పార్వతమ్మ నెల్లూరులో మానసిక దివ్యాంగుల కేంద్రం ఏర్పాటుకు భారి విరాళం అందించారని, మాగుంట శ్రీనివాసులురెడ్డి తో కలసి కావలి, కనిగిరి, ఒంగోలు రెడ్ క్రాస్ లకు రక్తకేంద్రాల ఏర్పాటుకు విరాళాలు, అంబులెన్స్ లు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ ఆనంద్, హరినారపరెడ్డి, జమున, మొగల్ సలీం బేగ్, షమారహీం, స్వాతి, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు :మంత్రి కాకాణి

డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు క్రీడా పోటీలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : జిల్లాలోని 15 సంవత్సరాలు పైబడిన యువతీ, యువకులకు క్రీడా పోటీల్లో అర్హత ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి - మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి శుక్రవారం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ' మీడియా సమావేశం తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అతిపెద్ద క్రీడా మహోత్సవం 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీల్లో జిల్లాలోని యువత పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చినమంత్రి డాఎం కాకాణి గోవర్ధన్ రెడ్డి. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు, క్రీడా స్ఫూర్తిని చాటేలా ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డిశ్రీకారంచుట్టారన్నారు ఈనెల 15 నుంచి పోటీలు ప్రారంభమై ఫిబ్రవరి 3వ తేదీ బహుమతి ప్రధానోత్సవాలతో ముగుస్తాయన్న మంత్రి గ్రామస్థాయి నుంచి మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి వరకు క్రికెట్, ఖోఖో, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నామని ఇప్పటికే పోటీల నిర్వహణకు ఎంపిక చేసిన మైదానాలను అధికారులు సిద్ధం చేశారని, క్రీడా పరికరాలు కూడా పంపిణీ చేయనున్నట్లు వివరించిన మంత్రి జిల్లాలోని 15 సంవత్సరాలు పైబడిన యువతీ యువకులు ఈ క్రీడల్లో పాల్గొనేందుకు స్థానిక సచివాలయాల్లో లేదా ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించిన మంత్రి,విజేతులైన క్రీడాకారులను ప్రశంసా పత్రాలు, మెమెంటోలు, మెడల్స్, నగదు పురస్కారాలతో సత్కరిస్తామని ఈ అవకాశాన్ని యువతసద్వినియోగం చేసుకోవాలన్నారు.

గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 20వ వార్డులో నిర్వహించిన "గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం"లో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి ఘన స్వాగతం లభించింది. స్థానిక నాయకులు, ప్రజలు శుక్రవారం ఆయనకు పూలమాలలతో, గజమాలలతో, శాలువా లతో సత్కరిస్తూ స్వాగతం పలికారు. స్థానిక సమస్యలను ఆయన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ 4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి సీనయ్య, గంధం ప్రసన్నాంజనేయులు, తిరువీధి ప్రసాద్, స్థానిక వార్డు ఇన్చార్జిలు, వార్డు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో డ్రోన్ ద్వారా

విత్తనాలు జల్లిన రేంజ్ అధికారి

విశాలాంధ్ర-ఉదయగిరి: ఉదయగిరి రేంజ్‌లో డ్రోన్ తో సీడ్ బాల్స్ ను అడవులలో అటవీశాఖ రేంజ్ అధికారి తుమ్మల ఉమా మహేశ్వర రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గుబ్బా కోల్డ్ స్టోరేజీ యొక్కకార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద అవర్ సీడ్ అవర్ ప్లానెట్ ఓఎస్ఓపి చొరవతో విత్తనాలు ఉత్పత్తి సంస్థ సింజెంటా సహకారంతో, వినూత్నమైన డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి అటవీ నిర్మూలన డీ గ్రేడెడ్ చేయబడిన ప్రదేశాలలో సీడ్ బాల్స్ ప్రారంభించామన్నారు. మొదటి విడతగా 4 బ్లాక్ ల్లో సుమారు 100 హెక్టర్లలో డ్రోన్ తో విత్తనాలు జల్లే కార్యక్రమం రాగల 4 రోజుల్లో చేపట్టబోతున్నారు. పర్యావరణ శ్రేయస్సును పెంపొందిం చడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో డివై ఆర్ఓ శ్రీనివాసులు దుత్తలూరు ఎఫ్‌బిఓ లు ఓంప్రకాష్, లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వర్లు గూబ్బా సంస్థ అధికారులు మారుట్ డ్రోన్ టెక్కీలు పాల్గొన్నారు.

అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల నమోదు:కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :: ఈ నెల 2,3 తేదీలలో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ . హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్ర్యమం రెండు రోజులు చేపడుతున్నామన్నారు. ఈ రెండు రోజులు సంబంధిత బూత్ స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ బూత్‌లో ప్రజలకు అందుబాటులో ఉండి కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు,మార్పులు చేర్పులకుసంబంధించి6, 7, 8 ఫారాలను అందించడంతోపాటు పూర్తిచేసినఫారాలను కూడా స్వీకరిస్తారన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారు ఓటర్లుగా కొత్తగా పేర్లు నమోదు చేసుకోవచ్చున్నారు. ఇదివరకే ఓటర్ కార్డు కలిగిన వారు చేర్పులు, మార్పుల కోసం కూడా బూత్ స్థాయి అధికారులను సంప్రదించవచ్చున్నారు.

తుఫాన్ ను ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండండి

- అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి
- మత్స్యకారులెవ్వరూ వేటకు వెళ్ళరాదు
- కలెక్టరేట్లో 1077 కాల్ సెంటర్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : జిల్లాలో ఈనెల 3,4,5 తేదీల్లో భారత వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరిక ఇచ్చిన నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ,ఎలాంటి పరిస్థితి నైనా ఎదురకోవడానికి సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయం నుంచి తుఫాన్ హెచ్చరికల పై అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ జిల్లాకు ఈనెల 3,4,5 తేదీల్లో తుఫాన్ ముప్పు పొంచి ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులందరూ ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా అన్ని ముందస్తు చర్యలు సకాలంలో చేపట్టాలని ఆదేశించారు. తుఫాను ఎదుర్కొనేందుకు సమాయత్తం కావాలని, తుఫాను అనంతరం చేపట్టాల్సిన నివారణ చర్యలపై సిద్దంగా ఉండాలన్నారు. ఆర్డీవోలు రెవెన్యూ అధికారులతో,మండల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తుఫాన్ ఎదుర్కు నేందుకు సిబ్బందిని సమాయత్తం చేయాలన్నారు. కలెక్టరేట్లో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 1077 కాల్ సెంటర్ 24 గంటలు పనిచేసేలా సిబ్బందిని నియమించామన్నారు. డివిజన్ కేంద్రాల్లో కూడా రేపు ఉదయానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు తమ సిబ్బందికి ఎటువంటి సెలవులు ఇవ్వరాదని, ఎవరు కూడా హెడ్ క్వార్టర్ దాటి వెళ్లరాదని ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు ప్రధానంగా సోమశిల, కండలేరు జలాశయాలపై పూర్తి పర్యవేక్షణ ఉంచాలని, ఎప్పటికప్పుడు నీటి నిల్వలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అలాగే అల్లూరు, కలిగిరి, గండిపాలెం, రాళ్లపాడు, సర్వేపల్లి చెరువుల్లో నీటి ప్రవాహం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు నష్టపోకుండా వ్యవసాయ, ఉద్యానవన పంటల గురించి తగిన సూచనలు ఇవ్వాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.చేపలగుంటల్లో నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులేవరూ కూడా వేటకు వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. వేటకు వెళ్లిన వారందరూ తిరిగి గృహాలకు వచ్చే విధంగా చర్యలు తీసు కోవాలి అన్నారు.లోతట్టు ప్రాంతాలపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ముంపునకు గురయ్యే ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.అన్ని శాఖల సమన్వయంతో అధికారులందరూ అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా తుఫాన్ ఎదుర్కొనేందుకు సంసిద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్, కూర్మనాథ్, మునిసిపల్ కమీషనర్ వికాస్ మర్మత్, ఆర్డీఓ లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.